మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శుక్రవారం | 21 | జూలై | 2023 | పేజీలు : 6

## ఈవిఎం.వివిప్యాట్ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలి

ఈవిఎం,వివిప్యాట్లపై అవగాహన

కేంద్రం శిక్షణ అవగాహన రథాలు ప్రారంభం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

2 లో




# ప్రభుత్వాధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

- కొప్పుల సతీమణి స్వచ్ఛంధ సంస్థలో భాగస్వాములు కావడం సరైంది కాదు

: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, జులై 20 (మనం న్యూస్): రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలో అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు నిష్పపక్షపాతంగా వ్యవహరించడం ప్రధాన బాధ్యతని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సమయంలో జిల్లా పోలీస్ అధికారులు రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత ఆధ్వర్యంలో నడుస్తోన్న ఎల్ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్‌తో కార్యక్రమాలు చేపట్టడం సరైంది కాదన్నారు. గురువారం జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో

మిగతా 2లో..



## కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల విద్యుతే

బిజెపికి ఓటేస్తే మతం మంటలే..

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

6 లో



## భారీ వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- ప్రతి చెరువులో నీటి నిల్వలు పర్యవేక్షించాలి
- లోతట్టు ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- వాగుల పరిసర ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



మంథని,జూలై 20 మనం న్యూస్ : మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ గురువారం పర్యటించి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. అనంతరం భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఆదేశించారు.గత సంవత్సరం వరద ఉధృతి అధికంగా ఉన్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు

మిగతా 2లో..

# ఈవిఎం.వివిప్యాట్ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలి



పెద్దపల్లి, జులై 20(మనం ప్రతినిధి):జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివిప్యాట్‌ల వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఈవిఎం.వివిప్యాట్లపై అవగాహన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌లతో కలిసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈవీఎం, వివిప్యాట్ ద్వారా ఓటు వేయడం గురించి ప్రచారం చేసే మూడు శిక్షణ అవగాహన రథాలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి చేసుకున్న ఈవిఎం యంత్రాలలో 10శాతం యంత్రాను, వివిప్యాట్లను అవగాహన కార్యక్రమాల వినియోగం కోసం జిల్లా ట్రెజరీ కార్యాలయ స్ట్రాంగ్ రూంలకు తరలించామని తెలిపారు. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కోవడం మన జన్మహక్కు అని, ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్‌ల ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే దానిపై ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కోసం మూడు అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మూడు కేంద్రం పరిధిలో ఈవాహనాలు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం పరిధిలో సైతం అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, జిల్లాలో ముఖ్యప్రదేశాలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, మంథని డివిజన్ అడ్మినిస్ట్రేషన్ అధికారి తూము రవీందర్, ఎన్నికల డిటి ప్రవీణ్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

మొదటి పేజీ తరువాయి..
ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వానికి సూచించడంతో ఆ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ఎన్నికల్లో రెవెన్యూ, పోలీసు శాఖలు ప్రధానమైనవని ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ, పోలీసులు శాఖలు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉండగా ప్రజల్లో అపోహలు కలిగేవిధంగా జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులు వ్యవహరిస్తున్నారని జీవన్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల నియమావళి అమలుకు రానున్న తరుణంలో అధికారుల బదిలీల ప్రక్రియ జరుగుతున్న సమయంలో పోలీసులు మంత్రి సతీమణి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎల్ ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్ తో ధర్మపురిలో ఆగస్టు 5న జాబ్ మేళా నిర్వహించడం రాజకీయాలను ప్రభావితం చేస్తాయని దీన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. రాజకీయాలను ప్రభావితం చేసేలా పోలీసులు, సోషల్ సర్వీస్ సంస్థతో కార్యక్రమం నిర్వహించడం నాలుగు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో చూడలేదని జీవన్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అనుబంధంగా ఉన్న సామాజిక సేవా సంస్థలతో ప్రభుత్వ అధికారులు కార్యక్రమాలు చేస్తే రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడంలో పోలీసులు స్వతంత్రంగా నిర్వహించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనను అభినందిస్తామన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే అదుపు చేయాల్సిన బాధ్యత జిల్లా స్థాయి అధికారిపై ఉంటుందని చెబుతూ జిల్లా స్థాయి అధికారే నియమాలను ఉల్లంఘించి, కింది స్థాయి అధికారులకు ఏవిధమైన సంకేతాలు ఇవ్వాలనుకుంటున్నారని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారులు, ఉద్యోగులు ఎన్నికల నియమాలు ఉల్లంఘనలపై ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు టి కాంగ్రెస్‌లో సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ నేతృత్వంలో ప్రత్యేక విభాగం 24 గంటలు పని చేస్తోందని చెప్పారు. అధికారులు, ఉద్యోగులు నియమ నిబంధనలకు అనుగుణంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్,జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, నేహాల్, చందా రాధాకిషన్, మాజీ ఎంపిపి దర రమేష్ బాబు, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు బొల్లి శేఖర్, పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ముంజాల రఘువీర్ గౌడ్ మామిడిపల్లి మహిపాల్, బీరం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి,యూటర్న్ ఏర్పాటు చేయాలి

## ఎంపిపి మల్లికార్జున్



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 20 (మనం న్యూస్): మండలంలోని బురుగుడా గ్రామంలో నాలుగు వరుసల జాతీయరహదారికి ఆనుకుని ఉన్న బిసి కాలనీలో డ్రైనేజి, బస్ స్టాప్ వద్ద యూటర్న్ ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఎంపిపి అరిగెల మల్లికార్జున్ ఆధ్వర్యంలో గ్రామస్థులు కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ్ రావుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి ఏర్పాటులో గ్రామ సమీపంలో రోడ్డుకిరువైపులా డ్రైనేజి ఏర్పాటు చేస్తామన్న అధికారులు ఇప్పటి వరకు డ్రైనేజి ఏర్పాటు చేయలేదన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు వరద నీరు ఇండ్లలోకి చేరుతుందని దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే అధికారు స్పందించి డ్రైనేజి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బురుగుడా బస్ స్టాప్ వద్ద యూ టర్న్ ఏర్పాటు లేకపోవడంతో రహపల్లి, చౌరపల్లి, రాజురా, బురుగుడా గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులెదురవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుంకరి మంగ పెంటయ్య, ఎంపిటిసి సభ్యులు కాల్వ రమేష్, సర్పంచ్ బూసి భీమేష్, గ్రామస్థులు మనిగొండ వెంకన్న, ప్రకాష్, సదయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని యుఎస్‌పిసి బైక్ ర్యాలీ

జమ్మికుంట, జులై 20 (మనం న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యుయస్పిసి నాయకులు డి .టీ. ఎఫ్.జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. జులై 1వ తేదీ నుండి మధ్యంతర భృతి మంజూరు చేయాలని, వెంటనే పి.ఆర్. సి. కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి హక్కుగా సాధించుకున్న నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని, ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద నెలల తరబడి పెండింగ్ లో ఉన్న సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, జిపిఎస్, టిఎస్ జిఎల్ఐ క్లెయిములు, పెన్షనరీ బెనిఫిట్స్, పిఆర్సీ బకాయిలు తదితర బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోజమ్మికుంట జోన్ కన్వీనర్ శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. నరహరి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు సి.హెచ్. వేణు, ప్రధాన కార్యదర్శి ఎస్. సంపత్, ప్రధానోపాధ్యాయులు , రాష్ట్ర కౌన్సిలర్ సదానందం, జిల్లా కౌన్సిలర్లు సదానందం, రాజిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఉమ, .సరిత, సదానందం, చంద్రమౌళి, చేరాలు, కిరణ్, కె.శ్రీనివాస్, కె.కరుణాకర్ రెడ్డి, జె.రమేష్, శ్రీనివాస్, శ్రీనివాస్, రాజేందర్, సదానందచారి, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



మొదటి పేజీ తరువాయి..
మంథనిలోని మాతా శిశు ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్,ఆసుపత్రిలో పాధాన్యత ప్రకారం చేపట్టాల్సిన పనులు వివరాలు,నివేదిక సమర్పించాలని ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందే దిశగా అవసరమైన సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మాతా,శిశు ఆసుపత్రి సమీపంలో గల డంపింగ్ యార్డ్‌ను ఇతర ప్రాంతానికి తరలించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే మూడు,నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని,అధికారులు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు. వరదల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మంథని పట్టణంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి,ప్రజలను తరలించేలా పూర్తి సన్నద్ధతతో ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులు పట్టణ పరిధిలో గల పురాతన శిథిల భవనాలు,గోడలు కూలే పరిస్థితులు ఉన్నట్లైతే,వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. పట్టణంలో ఉన్న చెరువులు,వివిధ ప్రాజెక్టుల కాల్వలు నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని,చెరువులు,లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. లోతట్టు వంతెనలు వద్ద నీటి ప్రవాహం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,నీటి ప్రవాహం అధికం అయితే దారులను మూసివేసి బారికేడ్లు,సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టణంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలని,విద్యుత్ పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని,విద్యుత్ వైర్లు తెగి పడిపోయినట్లు వెంటనే మరమత్తులు చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ,ఆస్తి,జంతు నష్టం వాటిల్ల కుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కమిషనర్ శారద,తహసీల్దార్ గిరిధర్,ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా పద్ధతిన బెస్ట్ అవైలబుల్ స్కూల్లో

# ప్రవేశం కొరకు విద్యార్థుల ఎంపిక

## జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్

మంచిర్యాల, జూలై 20( మనం న్యూస్): 2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు అర్హత గల షెడ్యూల్ కులములకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులను లక్కీడ్రా పద్ధతిన ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పి.రవీందర్‌రెడ్డితో కలిసి తల్లిదండ్రుల సమక్షంలో లక్కీడ్రా పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లక్కీడ్రా పద్ధతిన విద్యార్థినీ, విద్యార్థుల ఎంపిక ప్రక్రియ సజావుగా సాగిందని, 1వ తరగతిలో ప్రవేశం కోసం 113 మంది దరఖాస్తు చేసుకోగా 91మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. 5వ తరగతిలో 146 మంది దరఖాస్తు చేసుకోగా 92 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏకాగ్రత, చిత్తశుద్ధితో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు.ఈ



కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సురేష్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి యం.రవీందర్, సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుని కుటుంబాన్ని

# పరామర్శించిన బొమ్మ శ్రీరాం



చిగురుమామిడి జులై 20( మనంన్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ మొకు దెబ్బ గౌడ సంఘం మండలాధ్యక్షులు, బిజెపి నాయకులు పడాల శ్రీనివాస్ గౌడ్ తండ్రి పడాల ఎల్లయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతోఆయన కుటుంబాన్ని బిజెపిరాష్ట్రకార్యవర్గసభ్యులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి పరామర్శించారు. బిజెపి నాయకులు, పడాల ఎల్లయ్య గౌడ్ ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. బొమ్మ శ్రీరాం చక్రవర్తి మాట్లాడుతూ ఎల్లయ్య గౌడ్ కుటుంబానికి బిజెపి పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షులు లక్ష్మీనారాయణ, గంద్రత్ రాములు, వంగర మల్లేశం,గందె చిరంజీవి ,కల్వల సంపత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగించేందుకు

# విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల,జులై 20(మనం న్యూస్): ప్రజల్లో నమ్మకం,భద్రతపై విశ్వాసం కలిగించేందుకు విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాయంలో గురువారం రోజున జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.అందులో భాగంగా గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్ల యెక్క పని తీరు, యూఐ కేసుల డిస్పోజల్, పెండింగ్ ,లాంగ్ పెండింగ్‌లోఉన్న యూఐ కేసుల పరిష్కారంపై, ఎస్సీ, ఎస్టీ విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో కేసుల, కన్విక్షన్స్, ఫంక్షనల్ వర్టికల్స్ పై, విలేజ్ సీసీ టీవీ ప్రైజెక్స్ ద్వారా గ్రామాల వారీగా సిసి కెమెరాల ఏర్పాటు, గంజాయి, పిడిఎస్ రైస్, నకిలీ విత్తనాల అక్రమ రవాణా, షీ టీమ్ల పనితీరు, సైబర్ క్రైమ్ కేసుల పురోగతి, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ లకు సంబంధించిన కేసుల తీసుకుంటున్న చర్యలపై పోలీస్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజల్లో నమ్మకం,భద్రతపై విశ్వాసం కలిగించేందుకు విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రతి ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి, చట్ట ప్రకారం న్యాయం చేయాలని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి, వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలని, ఇందుకోసం కోర్టులలో న్యాయమూర్తులతో చర్చించి కేసుల పురోగతి, విచారణ విషయాలలో అధికారులంతా చురుకుగా పని చేయాలని సూచించారు. కోర్టు కేసులలో శిక్షల శాతం మరింత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి వాహన దారుడు రోడ్ భద్రత ,ట్రాఫిక్ నియమాలు పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ప్రజలను అవగాహన పరుస్తూ సిసి కెమెరాల ఏర్పాటుకు మరింత ప్రోత్సహించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు విశ్వప్రసాద్, నాగేంద్రచారి, సిఐలు, ఆర్ఐలు ,ఎస్ఐలు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలం సీజనల్ వ్యాదుల పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వైద్యాధికారి తులసిదాసు



ఇల్లందకుంట, జులై20( మనం న్యూస్): మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వి. తులసిదాసు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందు వల్ల మండల ప్రజలందరూ ఆ ప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది మండల పరిధిలోని గ్రామాలలో వ్యాపించే ప్రతి మంగళవారం 8) శుక్రవారం ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. కావున వివిధ గ్రామాల ప్రజలందరూ, నీటి నిల్వ లేకుండా డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిం చాలని ప్రజలను కోరారు. మురికి నీటి నిల్వాలు లేకుండా చూసుకోవాలన్నారు. మురికి నీటి నిల్వలలో చెత్త చెదారములలో దోమలు గుడ్లు పెట్టి, ఎదిగి కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్గున్యా, ఫైలేరియా, మెదడు వాపు, మొదలగు వ్యాధులు వ్యాపిస్తాయని దానికి అనుకూలంగా ప్రజలందరూ, మురికి నీటి నిల్వాలు లేకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. నీటి నిల్వాలు ఉన్నచో వాటిలో కొరొసిన్ కాని, పాడయిన ఇంజన్ ఆయిల్ గాని పోసి దోమల లార్వ్యాలను నివారించాలన్నారు. కాచి, చల్లార్చిన నీటిని, వేడిగా ఉన్న ఆహారపదార్థాలను భుజించాలన్నారు. వైద్య సిబ్బంది అన్ని గ్రామాలలో అందుబాటులో ఉండి వైద్యసేవలందిస్తున్నార న్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండల ప్రజలందరూ సద్వినియోగా చేసుకోవాలని కోరారు. ఎడతెరిపి లేకుండా వర్షాల వల్ల ఈగలు దోమల వల్ల వ్యాధులు వ్యాపిస్తాయని, బయట ఆహారపదార్థాలను భజించరాదని సూచించారు. ఆరోగ్యం పట్ల అందరూ అప్రమత్తంగా ఉండి ప్రత్యేక దృష్టించాలని అన్నారు.

# డెంగ్యూ కరపత్రాలు ఆవిష్కరించిన

# జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి



సిరిసిల్ల అర్బన్,జులై 20( మనం న్యూస్): జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్ర మంలో భాగంగాజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారికార్యాలయంలో డెంగ్యూ నివారణ మాసోత్సవం సందర్భంగా గురువారం డెంగ్యూ బ్రోచర్స్ మరియు కరత్రాలు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, నీటి నిల్వాలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి మంగళ మరియు శుక్రవారం డ్రై డే పాటించి దోమల అభివృద్ధి ని అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోడిప్యూటి డిఎంహెచ్‌వో డా.శ్రీరాములు,ఆఫీస్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలిపై వెళ్తున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్‌కు ఘన సన్మానం



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 20 (మనం న్యూస్)ః బదిలీపై వెళుతున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మాదాసు శ్రీనివాస్‌ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ కె.సురేష్ కుమార్ గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సహజమని, ఉద్యోగంతో పాటుగా కుటుంబానికి సమయం కేటాయించడం ముఖ్యమని తెలిపారు. ఉద్యోగం ఎక్కడ చేసినా క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా చేయడం ప్రధానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర రావు, ఆసిఫాబాద్ డిఎస్పీ శ్రీనివాస్, సిఐలు సుధాకర్, రాణాప్రతాప్, పవన్ కుమార్, సురేష్, నరేందర్ , రమేశ్, ఆర్ఐలు కిరణ్, పెద్దయ్య, ఎస్ఐ రాజేశ్వర్, డిపిఓఏ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఇన్షవ్‌ఆలీ, సూపరిండెంట్ ఏ.శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు ఓదెలు, కిరణ్, రాజేష్, లవన్, గోపి కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహన కోసం 10శాతం

# ఈవిఎం యంత్రాల వినియోగం



పెద్దపల్లి, జులై 20 (మనం ప్రతినిధి): ప్రజలకు అవగాహన కల్పించేందుకు 10శాతం ఈవీఎం యంత్రాల వినియోగించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంక అన్నారు. పెద్దపల్లి తహాశీల్దార్ కార్యాలయ సమీపంలో అవగాహన కోసం 10శాతం ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్ల తరలింపు కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎం యంత్రాలు 10శాతం వివిప్యాట్లను అవగాహన కార్యక్రమాల వినియోగం కోసం జిల్లా ట్రెజరీ కార్యలయ స్ట్రాంగ్ రూంకు తరలిస్తున్నామని తెలిపారు. గోడౌన్‌లో నుంచి ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి చేసుకున్న 10శాతం యంత్రాలు 83బ్యాలెట్ యూనిట్లు, 83కంట్రోల్ యూనిట్‌లు 83వివిప్యాట్లను వివిధ రాజకీయ ప్రతినిధుల సమక్షంలో తరలిస్తున్నామని తెలిపారు. జిల్లా ట్రెజరీ

### వివిధ రాజకీయ పక్షాల సమక్షంలో 83ఈవిఎం యంత్రాలు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక

కార్యాలయ స్ట్రాంగ్ రూంలో వీటిని భద్రపరుస్తామని, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో, మూడు నియోజకవర్గాలలో ఏర్పాటు చేసే మొబైల్ వాహనాలలో, జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన కోసం అందుబాటులో ఉంచి ప్రదర్శించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, ఎన్నికల డిటి ప్రవీణ్, బీఆర్ఎస్ ప్రతినిధి రాజ్‌కుమార్, బీజేపీ ప్రతినిధులు సంపత్‌రావు, శ్రీకాంత్, కాంగ్రెస్ ప్రతినిధి ప్రశాంత్, బీఎస్పీ ప్రతినిధి శారద, తెదేపా ప్రతినిధి తిరుపతి, సిపిఐఎం ప్రతినిధి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## ఏజీపీ, ఏపీపీ పోస్టులను

## వెంటనే భర్తీ చేయాలి

### కాంగ్రెస్ లీగల్ సెల్ డిమాండ్



రాజన్న సిరిసిల్ల, జులై 20, (మనం న్యూస్): సిరిసిల్ల కోర్టులోఏజీపీ, ఏపీపీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పోస్టులు భర్తీకి నోచుకోవడం లేదని, రిజర్వేషన్ ప్రకారం బీసీ, ఎస్సీ న్యాయవాదులు అప్లై చేసుకున్నప్పటికీ మంత్రి కేటీఆర్ తన సామాజిక వర్గానికి చెందిన వారికి పెద్ద పీట వేస్తున్నారని ఆరోపించారు. సంవత్సరాలుగా పోస్టులు భర్తీ చేయకుండా తన సామాజిక వర్గం వారు ఉండేలా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ చక్రవర్తి, చౌటుపల్లి వేణుగోపాల్, బిఎన్ నరేష్, భగవాన్, చంద్రశేఖర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు

## గీత కార్మికులు అపర్మార్తం ఉండాలి



కాల్వశ్రీరాంపూర్,జూలై 20 మనం న్యూస్ : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కారణంగా గీత కార్మికులు జాగ్రత్తలు తీసు కోవాలి వర్షం కురుస్తుంటే తడిచిన తాటిచెట్లు ఎక్క కూడదు కాలుజారి కింద పడి ప్రమాదానికి గురవు తారు. పొలాల్లో ఉన్న, కరెంటు లైన్‌ల దగ్గర ఉన్న తాడి చెట్లు ఎక్కినచో ప్ర మాదానికి గురై అవకాశా లు ఉంటాయి. కావునా గీత కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమం తరపున విజ్ఞప్తిచేయడం జరిగింది.

## కేంద్ర మంత్రిని అరెస్ట్ చేయడం

# దుర్మార్గపు చర్య

### బిజెవైఎం అధ్యక్షులు అరుణ్

### రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



తిమ్మాపూర్, జులై 20 (మనం న్యూస్)ః డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పరిస్థితులను పరిశీలించేందుకు గురువారం రంగారెడ్డి జిల్లా బాటసింగారం బయలుదేరిన కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ని అరెస్ట్ చేయడం చాలా దుర్మార్గపు చర్య అని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బిజెవైఎం అధ్య క్షులు గడ్డం అరుణ్ అన్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని ఏండ్లు గడుస్తున్నా ఇవ్వక పోవడంతో వాటిని పరిశీలించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటుగా బీజేపీ జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులను అప్రజాస్వామికంగా అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్య అని, దీనిని తీవ్రంగా ఖండిస్తూ తిమ్మాపూర్ మండలంలోని కొత్తపెల్లి రాజీవ్ రహదారి పై రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దహనం చేసి, బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం లక్ష్మణ్, సతీష్, అరవింద్,సంపత్, శివతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ విధానాలు

## నచ్చకనే పార్టీ రాజీనామా

### ముత్తారం ప్రెస్ క్లబ్బులో బిఆర్ఎస్ మండల

### ప్రధాన కార్యదర్శి పెయ్యాల కుమార్

ముత్తారం,జూలై 20 మనం న్యూస్ : మండలంలో బిఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చకనే బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బిఆర్ఎస్ ముత్తారం మండల ప్రధాన కార్యదర్శి పెయ్యాల కుమార్ తెలిపారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం నిరంతరం కార్యకర్త స్థాయి నుంచి పనిచేశామని అయినప్పటికి పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వకపోవడం ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని అందలం ఎక్కించడం తమకు ఎంతో బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీలో మొదటి నుంచి తాను ఉన్నానని మధ్యలో వచ్చిన వారు పదవులు చేపట్టి తమను అనుగతొక్కే ప్రయత్నం చేస్తున్నారని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తమను పట్టించుకోకపోవడంతో మనస్థాపానికి గురై వ్యక్తిగత కారణాలతో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షునికి పంపుతు న్నట్లు పెయ్యాల కుమార్ తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

## ఓడేడులో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



ముత్తారం,జూలై 20 మనం న్యూస్ : పురుగుల మందు తాగి చనిపోయిన సంఘటన ముత్తా రం మండలంలోని ఓడేడు గ్రామపం చాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లు పల్లెలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వర్లు పల్లి గ్రామానికి మాదాసి శ్రీనివాస్(39) మేడ నరాల బలహీనతతో మెడ నొప్పులు రావడంతో సంవత్సర కాలం నుం చి ఆసుపత్రుల చుట్టూ తిరిగినా కానీ నయం కాకపోవడంతో కుటుంబ సభ్యులుకు చెప్పుకుంటూ బాధపడుతూ ఉండేవాడని అదే విధంగా 19 తారీకు బుధవారం ఉదయం 3 గంటల సమయంలో బైర్భూమికి వెళ్లి వస్తానని చెప్పిదో పురుగుల మందు తాగి ఇంట్లోకి వచ్చి వాంతులు చేసుకుంటుండగా గమనించిన కుటుంబ సభ్యులు ముత్తారంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.మృతుని భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఏఎస్ఐ పున్నం చందు తెలిపారు.

# కొడుకు పర్యావరణాన్ని కాపాడితే..
# తండ్రి నాశనం చేస్తున్నాడు



కరీంనగర్ కలెక్టరేట్, జులై 20 (మనం న్యూస్): రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ కుటుంబ సభ్యులపై రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ దాసరి భూమయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తనయుడు గ్రీన్ ఛాలెంజ్ పేరిట పర్యావారణాన్ని కాపాడుతుంటే ఆయన తండ్రి రవిందర్ రావు నాశనం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గురువారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొటోకాల్ విషయంలో అటు మంత్రులు, ఇటు ఉన్నతాధికారులు విస్మరించడంపై కూడా ఆయన ఆక్షేపన వ్యక్తం చేశారు. గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా కొండగట్టుకు వచ్చిన రాజ్యసభ సభ్యున్ని మంత్రులు, ఉన్నతాధికారులు వెళ్లి కలవడం, ఆయనతో పాటు కార్యక్రమాల్లో పాల్గొనడం సరికాదన్నారు. ప్రొటోకాల్ ను పక్కనపెట్టి ఆయనకు ప్రాధాన్యత ఇవ్వడం ఏమిటని దాసరి భూమయ్య ప్రశ్నించారు. ఇలా చేయడం వల్ల క్షేత్ర

### ఇసుక రవాణా చేస్తోన్న ఎంపి తండ్రిపై చర్యలు తీసుకోరా..?
### రిటైర్డ్ పోలీసు అధికారి దాసరి భూమయ్య

స్థాయి అధికార యంత్రాంగంపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న సంతోష్ రావు తండ్రి రవిందర్ రావు వ్యవహారంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసుల అండదండతో కరోనా కాలంలో కూడా ఇసుక అక్రమ రవాణా చేసిన చరిత్ర రవిందర్ రావుకు ఉందని దుయ్యబట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక దందా కొనసాగిస్తున్నా వారిని కట్టడి చేసే వారే లేకుండా పోయారని భూమయ్య ఆరోపించారు. రవిందర్ రావు వ్యవహారాలను కట్టడి చేసేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ చొరవ తీసుకోవాలని కోరారు. రవిందర్ రావు బినామీపై 10కి పైగా కేసులున్నాయని, అతను రవిందర్ రావు దత్త పుత్రుడు కావడం వల్లే పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

వే బిల్లులను రీ సైక్లింగ్ చేస్తూ ఇసుక అక్రమ దందాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఎంపి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేయడం పక్కనపెట్టి ముందుగా తన తండ్రి రవిందర్ రావు చేస్తున్న అక్రమాలపై ఛాలెంజ్ విసరాలని భూమయ్య సవాల్ విసిరారు. నిజంగా తప్పు చేయనట్టయితే ఛాలెంజ్ కు రావాల్సిందేనని స్పష్టం చేశారు. ధరణిని అడ్డుగా పెట్టుకుని ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ ను కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని, ఈ కారణంగానే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారాన్ని తహసీల్దార్లకు బదలాయించార న్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ అని రికార్డుల్లో ఉండడంతో ఆ భూములపై రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఉండదన్న ఉద్దేశ్యంతోనే రెవెన్యూ విభాగానికి బదలాయించారని దాసరి భూమయ్య ఆరోపించారు. కరీంనగర్‌లో శ్మశాన వాటికను కూడా వదిలిపెట్టలేదని మండిపడ్డారు. మంత్రిని దూషించిన కన్నారావుపై కేసు నమోదు చేయకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు.

# చిగురుమామిడిలో ఉచిత కంటి వైద్య శిబిరం

### శస్త్ర చికిత్సల కోసం 32 మంది తరలింపు



చిగురుమామిడి, జులై 20 (మనం న్యూస్): స్థానిక శ్రీనివాస విజన్ సెంటర్‌లో గురువారం కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ ప్రారంభించిన వైద్య శిబిరంలో 57 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 36 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో శస్త్ర చికిత్సలు అవసరమైన 32 మందిని రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. కంటి ఆసుపత్రి చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో ఏర్పాటు చేసిన వాహనంలో ఉచిత శస్త్ర చికిత్సలను నిర్వహించేందుకు తరలించారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరు లయన్స్ క్లబ్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్లబ్ సెక్రటరీని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మయ్య, కంటి పరీక్ష నిపుణులు తిప్పారపు శ్రీనివాస్, నవాబుపేట ఉప సర్పంచ్ రాజయ్య , అంజలి, సతీష్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.




# సిఇఐఆర్‌యాప్‌తో ఎంతో ఉపయోగం

### ఏసిపి జీవన్ రెడ్డి

హుజురాబాద్ రూరల్, జులై 20 (మనం న్యూస్): సెల్‌ఫోన్ కోల్పోయిన వారికి సిఇఐఆర్ యాప్ ఎంతో ఉపయోగకరమని హుజురాబాద్ ఏసిపి లక్కిరెడ్డి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ను వ్యక్తికి పోలీస్ స్టేషన్‌లో అందజేశారు ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ఈ యాప్ ను ప్రవేశపెట్టిందని ప్రజలు ఎవరైనా తమ సెల్లు పోయిన దొంగిలించబడిన వెంటనే ఆన్లైన్ ద్వారా సెల్ ఫోన్ సంబంధించిన వివరాలను ఎంటర్ చేయాలని అనంతరం సెల్లు బ్లాక్ చేయాలని అన్నారు పోగొట్టుకున్న వారి సెల్ ఫోన్ తీసుకున్న వారు  వాడితే సంబంధిత పోలీస్ స్టేషన్ కు మెసేజ్ వస్తుందని తద్వారా పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరుగుతుందని అన్నారు అనంతరం సీఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 మందికి పోగొట్టుకున్న సెల్లు అందజేయడం జరిగిందని ఎవరైనా తమ సెల్లులు పోగొట్టుకుంటే వెంటనే ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# పెద్దపల్లి ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్ మధుమోహన్



పెద్దపల్లి, జులై 20 (మనం ప్రతినిధి): పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిగా సి.హెచ్ మధుమోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా గతంలో జనగాం రెవెన్యూడివిజన్ అధికారిగా విధులు నిర్వహించిన సి.హెచ్ మధుమోహన్ పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఉచిత విద్యుత్ వద్దన్న కాంగ్రెస్‌ను బొంద పెడదాం

### పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి



సుల్తానాబాద్,జూలై 20 మనం న్యూస్ : రైతులకు ఉచిత విద్యుత్ వద్దన్న కాంగ్రెస్ పార్టీ బొంద పెడదామని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామరైతు వేదికలో నిర్వహించిన రైతన్న మేలుకో సమావేశంలో ఎమ్మెల్యే దాసరి పాల్గొని రైతులకు ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ చీఫ్ రేవంద్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాదణ రాష్ట్రంలో రైతన్నలు మూడు పంటలు పండించేలా ప్రాజెక్టుల రూపకల్పన చేసి నిరంతరం నీరుతో పాటు 24 గంటలు విద్యుత్‌ను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారన్నారు. అధికారంలోకి రాకముందే రైతన్నలపై కపట ప్రేమను చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే సరిపోతుందని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు.

# బాలవికాస సంస్థచే రెండు చేతి బోర్లు వేయించిన సర్పంచి కొంకటి మల్లారెడ్డి



కాల్వశ్రీరాంపూర్,జూలై 20 మనం న్యూస్ : మండలంలోని గంగారం గ్రామంలోని ఉషన్నపల్లెలో బాలవికాస స్వచ్ఛందసేవా సంస్థ ద్వారా గ్రామంలో రెండు చేతి బోర్లనపు సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో వేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి మాట్లాడుతూ మాకు బాలవికాస సేవా సంస్థ వారు అడగడంతోనే దాదాపుగా లక్ష రూపాయల ఖర్చుతో రెండు బోర్లను వేయించినందుకు బాలవికా సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. సందర్భంగా బాలవికా సేవా సంస్థను అభినిందించారు. బాలవికాస సంస్థ వారికి గ్రామ ప్రజలు అభినిందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,వార్డు సభ్యులు ఆవుల తిరుపతి, ఇనుగాల పుష్ప రమేష్,మేడి మానస దేవేందర్,బాలవికాస సేవా సంస్థ ప్రతినిధులు మామిళ్ల ప్రశాంత్,సింగిల్ విండో డైరెక్టర్లు ముస్కు తిరుపతి,ముస్కు శ్రీనివాస్,గ్రామస్థులు పులిపాక గట్టయ్య ,కోండ్ర సమ్మయ్య అంబాల సతీష్,కనుకుంట్ల ఆకాష్, మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతి



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 20 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని శ్రీ మద్విరట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు వినతిపత్రం అందించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరామోజు భాస్కర చారి, గౌరవ అధ్యక్షులు తుమోజు సురేష్ చారి. మండల అధ్యక్షులు చిలుకూరి రాధాకృష్ణ చారి, బట్టుపల్లి అశోక్, శ్రీరామోజు వెంకటయ్య, నల్గొండ శ్రీరాములు, తిరుపతి మోహన్ చారి, అలయ కమిటి అధ్యక్షులు మొండయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాదారులపై చర్యలు చేపట్టాలి కలెక్టర్‌కు ఫిర్యాదు

జమ్మికుంట, జులై 20 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో భూకబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కసబోజుల వెంకన్న గురువారం జిల్లా కలెక్టర్‌కు స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 629లో తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు నాయకులు ఒక్కొక్కరికి 10 గుంటల చొప్పున ఎకరం భూమిని అక్రమంగా కబ్జా చేశారని ఆరోపించారు. ప్రభుత్వ జివో 58, 59 నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు లేకున్నా తమ పేర్ల మీద ఇంటి నెంబర్లను కేటాయించుకొని తహసిల్దార్ కార్యాలయంలో పట్టాలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే కాకుండా కొత్తపల్లి, రామన్నపెల్లి గ్రామాల శివారు లో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431 లో కూడా పెద్ద ఎత్తున కొందరు ప్రజాప్రతినిధులు అధికారుల అండదండలతో భూకబ్జాలు చేశారని పేర్కొన్నారు. ఈవిషయం పై ఆర్డీవో, తహశీల్దార్‌కు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, చిన్నింటి నాగేంద్ర, పందిళ్ళ శంకర్, చిలువేరి రాజమౌళి, పోతుల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, చెంచల శ్రీనివాస్, గొట్టే ప్రభుదాస్, లోకిని అంజి, గుర్రపు మురళి, అకినపల్లి మహేందర్, బోనగిరి ప్రశాంత్, గుల్లీ సమ్మయ్య, మహేశ్, ప్రణయ్, పంజాల మొగిలిగౌడ్, అకినపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల మల్లవ్వకు న్యాయం చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆందోళన



కరీంనగర్, జులై 20 (మనం న్యూస్): స్థానిక గ్రంథాలయం వద్ద జీవన ఉపాధి కోసం టీ స్టాల్ నడుపుకుంటున్న నిరుపేద దళిత మహిళ సుద్దాల మల్లవ్వ ఆత్మహత్యాయత్నానికి కారకులైన నగరపాలక సంస్థ సిబ్బంది, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ పప్పుల సురేష్, కో-కన్వీనర్ పసుల శ్రవణ్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులు బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ స్ట్రీట్ వేండర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క అరుణ్ కుమార్, నగర అధ్యక్షుడు ఎండి సుల్తాన్, మహిళా వీధి వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను మరమ్మత్తు చేయాలని బిజెపి వినూత్న నిరసన

## రసమయి మాస్క్ ధరించి గుంతలో నిలబడిన వ్యక్తికి వినతిపత్రం

ఇల్లంతకుంట, జులై 20 (మనం న్యూస్): గుంతలమయమైన రోడ్డును మరమ్మతు చేయడంతో పాటు రోడ్డు విస్తరణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ బిజెపి మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాస్క్‌ను ధరించిన వ్యక్తిని రోడ్డుపై ఏర్పడ్డ గుంతలో నిలబెట్టి వినతిపత్రం సమర్పించారు. బిజెపి మానకొండూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంతోష్ మాట్లాడుతూ మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్డు మోకాలి లోతు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బం దులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతిరోజూ వందలాది మంది వాహనదారులు ఈ ప్రాం తం నుంచి ప్రయాణాలు సాగిస్తుండగా, అనేక మంది ప్రమాదాల బారినపడుతున్నారని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి రోడ్లు బాగు లేక మండల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాలకులకు పట్టడం లేదా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మె ల్యే రసమయి బా లకిషన్ ప్రజల సమస్య లను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహా రిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై శాంతి యుతంగా పోరాటం చేస్తున్న బిజెపి శ్రేణులను పోలీస్ అధికారులతో అనుచిత ధోరణి అవలంభించడం పరిపాటిగా మారిందన్నారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటుతో గుణపాఠం చెప్పనున్నార న్నారు. ఎప్పటికైనా అధికారులు పాలకులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మ తు పనులు చేపట్టి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.

లేనియెడల త్వరలోనే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్ర మంతో రోడ్డు మరమ్మత్తు చేసే అంతవరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కొకన్వీనర్ బత్తిని స్వామి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు భూమల్ల అనిల్, మండల అధికార ప్రతినిధి భూమల్ల ప్రశాంత్, మండల బీజేవైఎం అధ్యక్షుడు పున్ని సంపత్, మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొలనూరు ముత్తక్క, శక్తి కేంద్రం ఇంచార్జ్ దేశెట్టి శ్రీనివాస్, పొన్నం కృష్ణ, బూత్ అధ్యక్షులు చింతలపల్లి రాజారెడ్డి, రంగు రమేష్, చిమ్మన గోట్టు శ్రీనివాస్, నాయకులు వజ్జపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల విద్యుతే

జమ్మికుంట, జులై 20 (మనం న్యూస్): కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల విద్యుత్.. బిజెపికి ఓటేస్తే మతం మంటలు.. బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. మూడు పంటలకు విద్యుత్ కావాలా..? మూడు గంటల విద్యుత్ కావాలా..? మతం పేరిట మంటలు కావాలా? ప్రజలే ఆలోచించాలన్నారు. జమ్మికుంట మండలం వావిలాల గ్రామ క్లస్టర్ లో నగురం, నాగారం, వావిలాల, పాపక్కపల్లి గ్రామ రైతులు, ప్రజలు రైతు వేదికలో గురువారం రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఆలోచించే గొప్ప నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు. తాను మాటల మనిషిని కాదని చేతల మనిషిని అని తనను ఆదరించి ఒక్క అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ లాంటి దుష్ట శక్తులు ఎన్ని వచ్చినా రైతులను కాపాడుకునే నాయకుడు కెసిఆర్ ఉన్నారని, ఇది రైతు రాజ్యం అని తెలిపారు. రైతులందరు రాత్రులంత కరెంట్ కోసం పడిగాపులు గాసిన రోజులు చూసామని తెలంగాణ ఉద్యమమే కరెంట్ మీద పుట్టిందని, రైతులను కాల్చి చంపింది చంద్రబాబు నాయుడు కాదా అని ప్రశ్నించారు. ఈ రోజు 24 గంటల కరెంట్ ఉచితంగా ఇస్తుంది ఎవరో ప్రజలే చెప్పాలన్నారు. రైతు భీమా,రైతు బందు, 24 గంటల ఉచిత కరెంట్ తో, ఆసరా పెన్షన్, ఇతర పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని పుకార్లు రేపిన బిఆర్ఎస్ జెండా హుజురాబాద్ లో ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. చిల్లరగా సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, హుజురాబాద్ లో కాంగ్రెస్, బిజెపిలు సర్వే చేస్తే కౌశిక్ గెలుస్తాడని తెలిసి జీర్ణించుకొలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు వెంకటరెడ్డి ,వావిలాల గ్రామ సర్పంచ్ జక్కెన శ్రీలత సత్యం, వావిలాల ఎంపిటిసి సభ్యులు మర్రి మల్లేశం, నగురం గ్రామ సర్పంచ్ సుంకిశాల పద్మ రాజేశ్వర్ రావు, నాగారం సర్పంచ్ రాజ కొమురయ్య, పాపకపల్లి సర్పంచ్ మహేందర్, జమ్మికుంట మండల కోఆప్షన్ సభ్యుడు రఫీక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కనపర్తి లింగారావు, పలు గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసులు ధృడ నిశ్చయంతో పని చేయాలి ఎస్పీ భాస్కర్



జగిత్యాల, జులై 20 (మనం న్యూస్): గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్‌ల పనితీరు, కేసుల ఛేదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో పోలీసులు మరింత ధృఢ నిశ్చయంతో పనిచేయాలని ఎస్పీ ఎగ్గిడి భాస్కర్ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గడిచిన ఆరు నెలల్లో అన్ని పోలీస్ స్టేషన్లు, ఇతర కార్యాలయాల పనితీరుపై నమోదైన కేసులపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పిలు, సిఐలు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్‌లలో నమోదైన వివిధ రకాల కేసులు స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషనుకు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలతో విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మహిళల భద్రతే లక్ష్యంగా పని చేయాలని, మహిళలు, చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారు, దాడులకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పిడిఎస్ రైస్ రవాణాపై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదైన వ్యక్తులు, భూతగాదాల విషయం లో, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని, నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీలు వెంకట స్వామి, రవీంద్ర రెడ్డి, రాజశేఖర రాజు, సిఐలు, ఎస్సైలు ఐటి కోర్, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.